క్లుప్తంగా

ఎన్నికల నిబంధనలు అతిక్రమించొద్దు



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రామన్నపేట : ఎన్నికల నిబంధనలు అతిక్రమించరాదని ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు. శనివారం నిదానపల్లిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మానవత్వం చాటుకున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



భువనగిరిలో క్షతగాత్రులను కారులోకి ఎక్కిస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

భువనగిరి టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ తల్లీకొడుకును తన వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి. శనివారం సాయంత్రం ఓ మహిళ, ఆమె కుమారుడు వలిగొండ నుంచి భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న బైక్ భువనగిరి శివారులోని బైపాస్ వద్దకు రాగానే అదుపుతప్పి కింద పడింది. ఈ ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న తల్లీకొడుకు స్వల్పంగా గాయపడ్డారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వారిని తన వాహనంలో ఎక్కించుకొని భువనగిరిలోని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

వలిగొండ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. శనివారం వలిగొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ డీఏ, టెట్‌కు సంబంధం లేకుండా పదోన్నతులు, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, సర్వీస్ రూల్స్ తదితర సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న నాయకులు, రైతులు

సంస్థాన్ నారాయణపురం: నారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ ధాన్యం కొనుగోళ్లు, బ్యాంక్‌కు సంబంధిన నిధులు రూ.6కోట్లుకు పైగా దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ అఖిల పక్షం నాయకులు, రైతులు శనివారం సంస్థాన్ నారాయణపురంలో రాస్తారోకో చేశారు. పెట్రోల్ బంకు పెట్టి నిధులు దుర్వినియోం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, లాలీ భిక్షం, తెలంగాణ భిక్షం, జక్కిడి యదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, సూరపల్లి శివాజీ, బండమీది కిరణ్ పాల్గొన్నారు. కాగా, తాను అవినీతికి పాల్పడ్డానని నిరూపిస్తే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి ప్రకటించారు.

కార్యకర్తలు పక్కా ప్రణాళికతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు కార్యకర్తలు పక్కా ప్రణాళికతో పనిచేయాలని జిల్లా టెలికం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమణగోని శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో శనివారం జరిగిన బూత్ అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, పన్నా ప్రముఖ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఎందుకు ఓటు వేయాలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలన్నారు. సమావేశంలో నాయకులు దాసోజు భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, పర్నె అంజిరెడ్డి, కదారి అయిలయ్య, ఊదరి రంగయ్య, నల్ల అంజయ్యయాదవ్, శివప్రసాద్, సత్య నారాయణయాదవ్, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, ఎర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా లోలెవల్ బ్రిడ్జి

- వర్షాలకు బ్రిడ్జిపై గుంతలు ఏర్పడి తేలిన ఇనుప చువ్వలు
- గాయాలపాలవుతున్న వాహనదారులు
- నూతన బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రజల విజ్ఞప్తి



జూలూరు-రుద్రవెల్లి బ్రిడ్జిపై తేలిన ఇనుప చువ్వలు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు-రుద్రవెల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు మూసీ పోటెత్తడంతో బ్రిడ్జిపైన గుంతలు ఏర్పడ్డాయి. అంతేకాక చువ్వలు బయటికి తేలాయి. బ్రిడ్జిపై పలు చోట్ల కుంగి గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జిపై చువ్వలు గమనించక ఈ మార్గంలో వెళ్తూ ఇటీవల పలువురు వాహనదారులు కిందపడి గాయాలపాలయ్యారు. పోచంపల్లి మండల ప్రజలు బీబీనగర్, భువనగిరికి వెళ్లడానికి ఇదే ప్రధానమార్గం కావడంతో ఈ రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది.

ముందుకు సాగని పనులు

నిజాం కాలంలో నిర్మించిన లోలెవల్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మించేందుకు నాబార్డు నుంచి రూ.8.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. 2016 జూన్‌లో పనులు ప్రారంభించి పిల్లర్ నిర్మాణ పనులు చేపట్టారు. భూసేకరణలో అధికారుల జాప్యం, ఇటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెరసి నాబార్డు ఇచ్చిన గడువు 2021 మార్చి 31తో ముగిసింది. ఫలితంగా నిధులు ల్యాప్స్ అయి పనులు నిలిచిపోయాయి. తిరిగి నిధులు మంజూరైన పనుల్లో పురోగతి లేదు. ప్రస్తుతం పనులు పిల్లర్ల దశలోనే నిలిచిపోయాయి. ప్రతి ఏడాది వర్షాకాలంలో లోలెవల్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచి వాహనదారులు, మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. బయటికి తేలిన సీకులతో తేలి ప్రమాదకరంగా మారింది. బీబీనగర్, భువనగిరికి వెళ్లాలంటే ఇక్కడ నుంచే వెళ్తుంటాం. బ్రిడ్జికి మరమ్మతు పనులు చేపట్టాలి. ఏడేళ్లుగా పనులు పిల్లర్ దశలోనే ఆగిపోయాయి. వీలైనంత త్వరగా బ్రిడ్జి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

– పల్లెకాడి బస్వయ్య, జూలూరు గ్రామం

భువనగిరిలో 2కే రన్



2కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల

భువనగిరిటౌన్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చివరి రోజు భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పేరిట 2కే రన్ కార్యక్రమం హైదరాబాద్ చౌరస్తా నుంచి సాయిబాబా గుడి వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేఅనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు,పోత్నక్ ప్రమోద్‌కుమార్, రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- చౌటుప్పల్‌లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ర్యాలీ



చౌటుప్పల్ : ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు

చౌటుప్పల్ : ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నకొండూర్‌రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీ శివాజీనగర్, మార్కండేయనగర్, విద్యానగర్, శాంతినగర్, పోలీస్‌స్టేషన్ వరకు సాగింది. ప్రచార రథంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పినట్టుగా అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాయకులు చిక్క నర్సింహ్మా, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, ఉబ్బు వెంకటయ్య, చింతల వెంకట్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఎండి.హన్ను భాయ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్‌కుమార్, ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, పాశం సంజయ్‌బాబు, వీరమళ్ల వెంకటేశం, ఊడుగు శ్రీనివాస్, సుర్కంటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం భువనగిరిలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పంజాల మహేందర్, బొనుగ రవీందర్, యాట నరేష్, నర్సిరెడ్డితో పాటు పది కుటుంబాల వారు ఉన్నారు. కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, నాయకులు కె.సోంమల్లు, విష్ణుమూర్తి, సామ పద్మారెడ్డి, చెడిపల్లి రఘుపతి, కోక భిక్షం, ఆకుల రవి, దయ్యాల బీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యుడు ఎస్. వీరయ్య



భువనగిరి : అంబేద్కర్ విగ్రహం వద్ద నినదిస్తున్న వీరయ్య, అభ్యర్థి జహంగీర్

భువనగిరిటౌన్ : మతతత్వ బీజేపీని గద్దె దించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యుడు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు భారతదేశ భవిష్యత్తును, ప్రజల భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలన్నారు. భారత ప్రజలంతా ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరారు. అన్ని రంగాల్లో బీజేపీ విఫలయమయ్యిందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, మతాలు దేవుడి గురించి చెప్పటం సరికాదన్నారు. లౌకిక విలువల కోసం ప్రజాస్వామ్య విలువల కోసం నిబద్ధతతో నికరంగా నిలిచిన ఎర్రజెండాను ఈ నియోజకవర్గంలో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్, నాయకులు పాలడుగు భాస్కర్, వెంకటేష్, జగదీష్, ఆనగంటి వెంకటేష్, ఆశలత, వంగూరి రాములు, శోభన్ నాయక్, సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, చింతల శివ, లావుడియా రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ సమగ్రత, సుస్థిరత



భూదాన్‌పోచంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : బీజేపీతోనే దేశ సమగ్రత, సుస్థిరత సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డబ్బీకార్ సాహేశ్, గంజి బస్వలింగం, రచ్చ సత్యనారాయణ, చెరుకు వెంకటేశం, చేరాల లింగయ్య, సైదుగాని స్వామి, వనం వెంకటేశం, చిక్క విష్ణు, లింగస్వామి, ఒంటిద్దు సత్యం, భారత లక్ష్మణ్ పాల్గొన్నారు.

'బూర'కు మద్దతు తెలపాలి

భువనగిరి : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ భువనగిరి పార్లమెంటునియోజకవర్గ ఇన్‌చార్జి కందుకూరు సోమన్న కోరారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బ రామకృష్ణ, నల్ల చంద్రస్వామి, శంకర్,మేడి శంకర్, బోడ సునీల్, దేవందర్ పాల్గొన్నారు

రామన్నపేట : బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గెలుపునకు ఆ పార్టీ నాయకులు శనివారం మండల వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోదీ పదేళ్లపాలనలో సాధించిన విజయాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపు దుర్గయ్య, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కట్కూరి భిక్షపతి, కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, నకిరేకంటి సుదర్శన్ పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర న్సర్సయ్యను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సీఎం రెడ్డి కోరారు. శనివారం మండలంలోని అరూర్, జంగారెడ్డిపల్లె, వలిగొండలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అనంతరం వివిధ పార్టీల నుంచి పలువురు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో గూడూరు నారాయణరెడ్డి, పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, దంతూరి సత్తయ్య,బోళ్ల సుదర్శన్, చిట్టెడి అభితేజ్ రెడ్డి(నాని) బచ్చు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

గుండాల : మండలంలోని బూర్జుబావి గ్రామానికి చెందిన యువకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీలో చేరారు. కార్యక్రమంలో శెరిగె శ్రీనివాస్, సోమనర్సయ్య, రావుల మల్లేష్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శనివారం భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు మద్దతుగా మోదీ పరివార్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ధీటి సందీప్, గూదె మధుసూదన్, నర్సింగ్, మహేష్, రాధారపు మల్లేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

సంస్థాన్ నారాయణపురం: భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆపార్టీ శ్రేణులు శనివారం ప్రచారం నిర్వహించారు.

రాజాపేట: బీజేపీకే ప్రజా ఆదరణ లభిస్తుందని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు దాచపల్లి రాజులు అన్నారు. శనివారం మండలంలోని బేగంపేట, నెమిల, దూదివెంకటాపురం, రాజాపేట, రఘునాథపురం, చల్లూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిద్దేశ్వర్, శీలం పాపిరెడ్డి, జెల్ల పరమేష్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, బింగి శ్రీను, శేఖర్‌రెడ్డి, చల్మలపల్లి లక్ష్మణ్, కోయ మధు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



భువనగిరి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



రామన్నపేట : కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే వేముల వీరేశం

భువనగిరి రూరల్ : సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని అనాజిపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు.కార్యక్రమంలో అనాజిపురం తాజా మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేశ్, మంగ ప్రవీణ్ కుమార్, బొల్లెపల్లి అశోక్, డాక్టర్ శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పాశం సత్తిరెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పల్లెర్ల రాజు, బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి

భువనగిరిటౌన్ :కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం భువనగిరి పట్టణంలో అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన సాగుతుందని, దేశంలో కూడా ఇందిరమ్మ రాజ్యాం కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కే. సోమయ్య,కూర వెంకటేశం ఉన్నారు.

భువనగిరిటౌన్ : కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణకు బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం ఇండియా కూటమి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసబ శ్రీనివాస్ రావు, పిట్టల బాలరాజ్, గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, ముదిగొండ బసవయ్య, వల్దాస్ నరసింహ, ఐలయ్య, మల్లేష్, గణేష్, పరశురాములు, కష్టా, జగన్, పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రతీ కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త నిస్వార్థంగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రామన్నపేట పట్టణానికి చెందిన పలువురు నకిరేకల్‌లో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో శిరిసాల సాలయ్య, బుర్రి సతీష్, గోదాసు సాయి, కళ్లెం జగదీష్, శ్రీహరి, దామోదర్, పరమేష్, రమేష్, యాదగిరి, ఎలమంద, అయోధ్య, గోదాసు సాయి, వానరాశి సైదులు ఉన్నారు.

రామన్నపేట : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ పూస బాలమణి, నాయకులు పూస బాలకిషన్, గాదె శోభారాణి, మామిడి పద్మారెడ్డి, ఉయ్యాల నర్సింహ, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి,గర్దాసు సురేష్, పెద్దగోని వెంకటేశం, మందడి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

అడ్డగూడూరు : కాంగ్రెస్‌తో పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోటమర్తి, చిర్రగూడూరు గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామలకిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తలూరి అనుమతురావు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని మంతపరి, బహదూర్‌పేట గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో చెక్క వెంకటేష్, సోముల చందు, పేరపు స్వామి, పల్లె బాలరాజు, పేరపు సిద్దులు, సతీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు ముశిపట్ల, దత్తప్పగూడెం, దాచారం గ్రామాలలో శనివారం భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కంచర్ల యాదగిరిరెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, గుండగోని రామచంద్రు గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

బొమ్మలరామారం : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలుపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామిడి జంగా రెడ్డి కోరారు. మండలంలోని నాగినేనిపల్లిలో శనివారం ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బోగ వెంకటేష్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, అంజిరెడ్డి, స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషిచేస్తా

- సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్



యాదగిరిగుట్టలో మహిళను ఓటు అడుగుతున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం ఉన్న యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. యాదగిరిగుట్టలో శనివారం ప్రచారం నిర్వహించి, అనంతరం విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి ఆలయంలో నెలకొన్న సమస్యల పరిష్కరిస్తానని చెప్పారు. గుట్టలో డిగ్రీ, పీజీ కాలేజీలను తీసుకువస్తానని పేర్కొన్నారు. గంధమల్ల రిజర్వాయర్ ఏర్పాటు చేసి సాగు, తాగు సౌకర్యం ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, మంగ నర్సింహులు, ఆనగంటి వెంకటేష్, బబ్బూరి పోశెట్టి, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

వలిగొండ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. శనివారం మండలంలోని వర్కట్‌పల్లిలో సీపీఎం అభ్యర్థి జహంగీర్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాటూరు బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, శ్రీశైలం రెడ్డి,గరుడాసు నర్సింహ, కవిడే సురేష్, వేముల జ్యోతిబసు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

బీబీనగర్: మండలంలోని మేజర్ గ్రామాలైన బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల, గూడూరు, నెమురగొముల, జంపల్లి, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాలో శనివారం బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం నాయకులు తమ అభ్యర్థులను గెలిపించాలని కొరుతూ వేరు వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌గౌడ్, పింగళిరెడ్డి, రామాంజనేయులు, నరేందర్‌రెడ్డి, పెంటయ్య, రాజేష్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సీపీఎం నాయకులు శ్రీనివాస్, శ్రీరాములు, దేవేందర్ పాల్గొన్నారు.

పోరాడే నాయకుడికే పట్టం కట్టాలి


గుండాల : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నాయకుడికే ఎన్నికల్లో పట్టం కట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తీగల సాగర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాలకులు రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించడంలో, రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రానికి బడా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు రుణమాఫీ చేశారే గానీ రైతులకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. ఎన్నికల్లో జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఈశ్వరయ్య, కిషోర్, మద్దెపురం రాజు,అంజయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎం.డి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, తీగల సావిత్రి, సోమరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైస్ మిల్లు ఎదుట లారీ డ్రైవర్ల ఆందోళన

భూదాన్‌పోచంపల్లి : ధాన్యన్ని దిగుమతి చేసుకోవాలని అడిగినందుకు రైస్‌మిల్లు యజమాని లారీ డ్రైవర్‌ను దుర్భాషలాడుతూ లారీ అద్దాలను పగులగొట్టాడు. ఈ ఘటన శనివారం మండలంలోని పిలాయిపల్లిలో చోటు చేసుకొంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరు పీఏసీఎస్ నుంచి కాంటా చేసిన ధాన్యాన్ని పిలాయిపల్లి పరిధిలోని సాయిబాలాజీ రైస్‌మిల్లుకు అలాట్ చేశారు. మూడు రోజులుగా ధాన్యాన్ని దించుకోకపోవడంతో ఇదేమి పద్ధతని లారీ డ్రైవర్ రాజు ప్రశ్నించడంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన రైస్‌మిల్లు యజమాని యాదిరెడ్డి అతని కుమారుడు శ్రీధర్‌రెడ్డి, మురళి దూషిస్తూ లారీ అద్దాలను పగులగొట్టారు. దీంతో బాధితుడితో పాటు అక్కడే ఉన్న లారీ డ్రైవర్లు, లారీ యూనియన్ అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో రైస్‌మిల్లు వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సదరు రైస్‌మిల్లు యజమానిపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదివారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను నిలిపివేస్తామని హెచ్చరించారు.



రైస్‌మిల్లు వద్ద ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

హామీలను విస్మరించిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి



భువనగిరి : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



రామన్నపేటలో ప్రచారం చేస్తున్న లింగయ్య

రామన్నపేట : అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆయనవెంట ఎంపీటీసీ గొరిగె నర్సింహ, పోతరాజు సాయి, జాడ సంతోష్, బందెల రాములు, ఎస్‌కే చాంద్, సాల్వేరు అశోక్, మిర్యాల మల్లేశం, ఎండీ ఆమేర్, బొడ్డు అల్లయ్య, గోదాసు ప్రవీన్, లవనం రాము పాల్గొన్నారు.

క్యామ మల్లేష్‌ను గెలిపించాలి

భువనగిరి రూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఇంకా ప్రజ్వరిల్లుతున్నాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బీసు చందర్ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, కోరె భిక్షపతి, పంజాల వెంకటేష్, సోలిపురం అరుణ, కోరె వెంకన్న, నాతి రాజు, పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ నమూనా ఈవీఎంలతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వంగూరి పెంటయ్య, నాయకులు చింతకింది కిరణ్ పాల్గొన్నారు.

భువనగిరి : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, చింతల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని జిల్లా నాయకులు సట్టు తిరుమలేష్, గుటి మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని బొందుగుల, రేణికుంట, రాజాపేట, జాల, సింగారం, పారుపల్లి, రఘునాథపురం తదితర గ్రామాల్లో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి రాంరెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి, వెంకట్‌రాంరెడ్డి, సంతోష్ గౌడ్, భగత్ సింగ్, కటుకం స్వామి, రాజు పాల్గొన్నారు.